


ఖరీదైన కోటా చీర కుప్పలా ఒళ్ళో వేసుకుని దిగులుగా కూర్చొనుంది శ్యామల.

"అమ్మా! అమ్మా! వాకిట్లో నేను క్రొత్త ముగ్గేశాను చూస్తువుగానిరా" తన చెయ్యి పట్టుకున్న పదేళ్ళ కూతురి లేత చేతిని విసిరి కొట్టింది ఎప్పుడు అంతగా కోపగించుకోని తల్లి కోపానికి బెదిరిపోయి అడుగులు మెల్లగా వెనక్కేసుకుంటూ తల్లి దృష్టినుండి తప్పుకుంది పాప.

"ఏందమ్మగోరూ! పనేళ అట్టా కూకోనువ్నారు ?"

శ్యామల తలెత్తి మరలా తల దించుకుంది. ఆమెకళ్ళలో సన్నటి నీటి పొర.

"ఏటయిందమ్మగోరో. ఓలమ్మో! కళ్ళ నీళ్ళు కూడా ఎట్టుకుంటున్నారు."

ఆకాశంలో అందంగా తిరిగే ఓ నల్లటి మబ్బుతునక్కు ఆడవిగాలి తగిలింది- శ్యామల కళ్ళు వర్షించాయి.

చేతిలో సత్తు దబరా ప్రక్కన పెట్టి అక్కడే చతికిలపడింది ప్రొద్దునే పాచి పని కొచ్చిన పాపాయమ్మ.

"అయ్యగారేమైనా అనిండ్రా?"

తల అడ్డంగా వూపి ముక్కు చీదేసింది ఆ ఇంటి యజమానురాలు,

"ఏటయినాదమ్మా అవుతే."

"చీర చిరిగిపోయిందే పాపాయీ."

"ఓస్! ఇంతేనా?"

ఆల్చిప్పల్లాంటి తన కళ్ళను ఇంకా కొంత పెద్దవి చేసి ఓస్ ఇంతేనా' అంటున్న పని మనిషిని చూసింది శ్యామల. ఆ కళ్ళల్లోని తడిలో విపరీతమైన ఆశ్చర్యం అంతలోనే దిగులు.

"మొన్న నేనే క్రొత్తగా కొనుక్కున్నాను క్రొత్తన్నా మాయలేదు. పాడు ఎలుక కొట్టేసింది. అదీ ముచ్చటైన పవిట చెంగులో."

"పోతే పోయింది లేమ్మా పాడు సీర ఇంకోటి అయ్యగార్నడిగి కొనుక్కుందురుగానీ" ఓదార్చిందిపాపాయమ్మ.

ఆ ఓదార్పుతో శ్యామల దిగులు మరీ చిక్కబడింది.

'అలాటి చీర ఇంకోటి ఈ జన్మలో మరలా కొనుక్కోగలదా?'

ఆ "దిగులెట్టుకోకండమ్మా. చీరకేటి ఒకటి పోతే మరోటొస్తాది." చిరాగ్గా చూసింది శ్యామల. "నీదిపోతే నీకు తెలుస్తుందే ఆ నొప్పి." పాపాయమ్మ పగలబడి నవ్వింది.

"ఏటమ్మగారో! పేణాలే శాశితంకాదు. అట్టాటిది కట్టుకునే కోక్కొచ్చిందా?"

"లెగండి లెగండి అంట్లు వదేయండి. పైన రంగనాయకమ్మ గోరింటి కెల్లాల."

శ్యామల ఒక్క ఇంచి కూడా కదల్లేదు.

"లెగండమ్మా ఈ పొద్దు ఆయమ్మ కోడలొచ్చింది. ఆయమ్మనో ఎలిపిపోయిన సీరడగాల."

"పోవే వంటింట్లో అంటయిన గిన్నెలన్నీ తీసుకుపో."

తెల్లబోయి చూసింది పాపాయమ్మ.

'తనని ఏ కూరో, గిన్నో దొంగిలిస్తదని బయపడి వంటింట్లో కడుగు బెట్టనివ్వనిఅమ్మగారు ఏప్టీ తన్నిగిన్నెలు తీసుకోమన్డమేప్టీ?' 'ఏంటో!' ఆశ్చర్యాన్నుంచి తేరుకుని వంటింట్లోకి నడిచింది పాపాయి. పాపాయి వెళ్ళిపోయాక మరీ దిగులు చుట్టుకుంది శ్యామలని. 'ఇంటి కొచ్చి ఈయనేమంటారో!'

'ఆయనా దిగులు పడ్తారు. పాపం ఒక్కరూపాయా? రెండు రూపాయలా? రెండు వందల పాతిక రూపాయలు నెలంతా ఓవర్ టైమ్ చేసి సంపాయించిన డబ్బది. ఆ చీరవెనుక ఎన్ని కథలు ఎన్ని

**మ్యాట్నీ టిక్కెట్లు**

ప్రిన్సిపాల్ (విద్యార్థులతో) : నిన్న అనవసరంగా సమ్మె జరిపి ఏం సాధించారు. అన్నారు మందలింపుగా.

ఓ విద్యార్థి : నిన్న విడుదల అయిన మా అభిమాన హీరో సినిమాకు మ్యాట్నీ టిక్కెట్లు.

—డి. వి. ఎస్. శ్రీకాంత్, మద్రాస్




కన్నీళ్ళు!'

"శ్యామా! ఒక్కకాటన్ చీరమీద రెండొందలు పెట్టగల స్తోమతు కాదు మనది. కోటాచీరలు అరవైలో కూడా వున్నాయట. అది కొనుక్కో శ్యామా!"

"ఉహూ! ఈ చీర చూడండీ ఎంత బావుందో ముక్కుపొడుం కలర్‌కు క్రీమ్ కలర్ మూరెడు బార్డర్. ఆ గుడ్డమీద ఆ అంచు డిజైను చూడండి ఎలా నీడలు తేల్తుందో!" చేత్తో ఆ చీర సౌందర్యాన్ని తడిమి చూస్తూ పరవశంగా అఘది తను. ఆ షాపు కొచ్చిన అరగంటలో ఆ చీర మీద మమకారాన్ని కూడా పెంచుకుంది.

"బాగుంది శ్యామా. చాలా బాగుంది. కానీ మనకు శక్తుందొద్దూ. ఆఫ్టరాల్ నా జీతం ఎంత ఆరొందలు."

మూతి ముడుచుకున్న తనని ఓదారుస్తూ తనే మరలా అన్నాడు. "చూడూ! ఆ ఎర్రంచు నలుపు కోటా చీర కూడా బాలేదూ! చాలా బాగుంది."

"................"

"ఎంతయ్యా అది."

"నూరు రూపాయలు సార్."

"దీన్ని పాక్ చేయించనా?"

"ఉహూ! కొంటేఇదే కొనుక్కుంటా. లేకపోతే ఈ ఉగాదికి నాకు చీరొద్దు మీరు కొనుక్కోండి."

అలిగే అలవాటు అంతగా లేకపోయినా ఆ చీరమీద మోజు తనని ఆ రోజు అంత వివేకహీనురాల్ని చేసింది.

పాపం ఈయన ఆ రోజు కరిగి పోయారు. "పోనీలే ఈ పండక్కి నీవు కొనేసుకో.వచ్చే పండక్కి పిల్లలు, నేను కొనుక్కుంటాం."

మనసు మూలిగింది.

'ఆయనకు, పిల్లలకు లేకుండానా?'

## దివ్వెల మువ్వలు

ఇవి అన్ని దీపాల పెన్నిధులు
ఇవి అన్ని రూపాల ప్రతినిధులు...
ఎదద తలపుల త్యాగరూపం
ప్రమిదలోపల వెలుగు దీపం....
మంచి మనసుకు మరోపేరు
మానవత వెలిగించు తీరు....
తమకోసం కాదు దీపశిఖల కాంతి
పర శ్రేయంకోరుతూ పంచుకునే
శాంతి....
కాలిపోతూ కాంతి పంచే
కరుణ త్యాగపు మహా దీపం
ఆత్మ తత్వము విశదపరిచే
కాలవాటిక సంకలిత రూపం....
సడిలేకనె మ్రోగుతాయి దీపావళి
దివ్వెలు
ఎదలోతులు తాకుతాయి ఆ దివ్వెల
మువ్వలు.

— "సౌంధ్యశ్రీ"

"నా దగ్గరుందేది రెండు వందల పాతికే.నీ చీరకు సరిపోతుందనుకుంటా!"

పాపం ముచ్చటపడ్డ పిల్లలసంగతో— క్షణం 'వద్దులే'అనేద్దాం అనుకుంది కానీ, అంత అందమైన చీర ఇక జన్మలో తను కొనుక్కోగలదా?

"పర్వాలేదులే శ్యామా! పిల్లలకు నేను నచ్చచెప్తాలే."

"ఎంతయ్యా ఆ చీర?"

"రెండు వందలా యాభై అయిదు రూపాయల ముప్పావలా సార్." ఆ చీర అంచున కట్టబడిన స్లిప్‌చూపిస్తూఅన్నాడు షాపతను.

తన గుండెల్లో మరలా రాయి.

ఇలాటి డిజైనే ఇంకాస్త తక్కువ రకంలో వుంటే చూపండి.

"వద్దులెండి. పాపీతమ్మ నడిగికొరవ ఇప్పించేస్తాను. వచ్చేనెల సరుకులు కాస్త తగ్గించి తెప్పించి అప్పు తీర్చేస్తాను."

అయిష్టంగా ముఖం పెట్టారాయన.

సరుకులు తగ్గించి పిల్లలనోటి దగ్గర తిండి తన చీర రూపంలో... ఆ ఊహ ఆ తర్వాత తనకీ నచ్చలేదు.

"అదే డిజైన్ వుండదండీ."

ఆయన సైలెంట్‌గా కూర్చుండి పోయారు.ఆయన్ను చూస్తే జాలేసింది.

"పదండి వెళ్దాం."

ఆయన లేవబోతున్నారు.

"రెండువందల పాతికివ్వండి. చీర ప్యాక్ చేయరా"

ఇద్దరం తృప్తిపడ్డాం. ఇంత పెద్ద షాపులో కూడా బేరాలా?


గతంలో కెళ్ళినా ఇంకా చీరను తడుముకుంటూనే వున్న శ్యామల చటుక్కున చేయిలాగేసుకుంది—చీపురుముల్లు.

ముల్లులాగి బయటపడేసింది కానీ గుండెల్లో ముల్లు కంటిలో నలకలా అలాగే వుంది. 'ఏమంటారో ఈయన?'

ఆ రోజు రిక్షాలో కూర్చుంటూనే అన్నారు కూడా. కాటన్‌చీర మీద రెండు వందలంపాతిక—చాలా పెట్టేశామని పిస్తుంది శ్యామా. సిల్కు చీరయితే సరే గానీ."

తను నవ్వుకుంది. ఆయనింకా పాత రోజుల్లోనే వున్నాడు.

ఈ రోజుల్లో కాటన్‌చీరలే ఖరీదెక్కువ. నైలాన్స్ శాంఖోశాటిన్స్



ఆరవై రూపాయల కొచ్చేస్తున్నాయి. పాత రోజుల్లో అయితే సిల్కు చీరంటే ఖరీదెక్కువ. కాటన్ అంటే ఖరీదు తక్కువ అని లెక్క. ఇప్పుడు వంటి మీద చీరబాగుంది అనుకోవాల్సిందేగాని ఖరీదెంతుంటుందో అంచనా వేయడం కష్టం.

"పోనీలే నీ ముచ్చట తీరింది కానీ. జాగ్రత్తగా వాడుకో. మన శక్తికి మించి కొనుక్కున్నాం."

అలా ఆయన జాగ్రత్త చెప్పి పది రోజులు తీరా కాలేదు. వెధవ ఎలుక ఎక్కడ నుంచి వచ్చిందో ఏ చీరా దొరకనట్టు దండెం మీద అన్ని గుడ్డ లుంటే దీన్నే కొట్టింది. వచ్చిచూసి 'ఏం ఫీల్ అవుతారో!'

ఒళ్ళోకి చూసుకుంది శ్యామల. ఉల్లి పొరలాంటి ముక్కుపొడుం కలర్ చీర సిల్కు మిక్సుఅయిందేమో తాకితేనున్నగా ముట్టుకుంటేకందిపోతుందేమోనన్నట్టుగా. దీసెంటుగా క్రీమ్‌కలర్ బార్డర్ ఆ మధ్య తన స్నేహితురాలి రిసెప్షన్ కెళ్తే— ఈ చీర కట్టుకుని— అక్కడా అంతా ఇవే చీరలు- వాళ్ళు పెద్ద బిజినెస్ ప్యూపుల్— తన్ని ఏ గొప్పింటి ఆడబడుచో అనుకో నుంటారు.

కానీ చీర చిరిగిపోయింది. అద్భుతంగా వున్న క్రీమ్‌కలర్ సాటిన్‌మిక్స్ అయిన పవిటంచుమీద....

కుట్టుకుంటే—

ఇంత ఖరీదైన చీరను కుట్టి కట్టుకుంటారా? చిన్న చిరుగైతే డార్నింగ్ చేయిస్తేపోయేది.

* * *

"ఒళ్ళు దగ్గర పెట్టుకుంటే ఇల్లాంటివి జరగవు." సుందరమూర్తి పది నిమిషాల నుంచి భార్యను నసపెడ్తునే వున్నాడు.

"నేనేం చేశాను ఆ ఎలుకనొచ్చి కొట్ట మన్నానా?" విసిగిపోయిన శ్యామల తన మౌనాన్ని బద్దలుకొట్టింది.

"అంత ఖరీదైన చీరకావాలని కోరుకుని కొనుక్కోవడం కాదు. వాడాక మడతేసి బీరువాలో పెట్టుకోవాలి. దండెంమీద వేసిందంట దండెంమీద."

"నేను కలగన్నాను కాబోలు ఎలుకలు కొత్తగా మనింటి కొస్తాయని."

"ఆరొందల జీతగాణ్ణి పిల్లలకు కూడా లేకుండా రెండు వందలాపాతిక పెట్టి చీర కొనిచ్చాను."

"కొనిచ్చారు కాదన్నానా? అది చిరిగి పోయినదానికి నాకుమాత్రం దిగుల్లేదూ?" కాస్తతగ్గుతూ అంది శ్యామల.

"దిగులున్న దానివయితే ఇంత నిర్లక్ష్యంగా వుండవు."

"గట్టిగా అరవకండి ప్రక్కవాటాలో వాళ్ళు వింటారు."

అసలే తను బాధపడి మనసు బాధ పెట్టుకుంటుంటే ఈయనగారొకటి మధ్యలో.

అటు తిరిగి పడుకుంది శ్యామల. ప్రక్కనే కుర్చీలో కుప్పగా కోటా చీర- మనసు పడి కొనుక్కున్న చీర— ఓ మధ్య తరగతి వ్యక్తి నెల సంపాదనలో మూడో వంతు ఖరీదు చేసే చీర.

ఆ చీరను చూస్తుంటే దిగులు. ప్రియమైన వ్యక్తి చనిపోయినంత దిగులు.

* * *


తీరా తెల్లవారక ముందే ఇంటి ముందు గుడిసెలో తగవు-గందరగోళంగా.

"ఒసే నీకు ఒళ్ళంతా పొగరేనే లేపోతే బంగారం లాంటి సీరను ముళ్ళపొద మీద ఏసి లాగి సింపేత్తావా?"

"సూశ్శేదని సెప్తినిగందా?"

"ఒళ్ళు దగ్గెట్టుకుంటే సూస్తావే."

"మా సెప్పొచ్చేదు ఒళ్లువగ్గెట్టుకోక ఎక్కడెట్టుకుంటానో యీడుగాని కొనిచ్చినట్టు అంకమ్మ సివాలు. సంపాయించి అట్టు కొచ్చిందంతా ఆ ముండలకెట్టనే సాల్దు" పాపాయమ్మ గొంతెత్తి అరిచింది చీర పైకి దోపింది.



"ఆఁమా సంబడం కొనిచ్చావు జన మకో శివరాతిరి."

"కొనీలేదూ.... అయితే సింపుకోవా లనుందా?" పైకి పైకొచ్చి కొట్టబోయాడు యీరిగాడు. ప్రక్కనే చోద్యం చూస్తున్న జనం సరదాపడి వాడిని వెనక్కులాగారు.

"కొడ్తావంటరా తాగుబోతు నాయాలా. ఈ సీర నీ యబ్బల సొత్తు కాదురా. నా రెక్కల కట్టం— ఆ యమ్మనీ, యీ యమ్మనీ అడుక్కొచ్చుకున్నయ్యిరా. యీ సీరలన్నీ నా సరదా, నా ఇట్టం సింపుకుంటాను దానం సేసుకుంటాను. నువ్వెవడివిరా అడగటానికి."

"నీ మొగుణ్నే" మరోఅడుగు ముందు కేశాడు యీరిగాడు.

"ఆఁ మొగుడు.... సట్టుబండలు."

"ఏం మొగుణ్ణిగాదా నన్నొగ్గేసి ఆ సోమిగాణ్ణి మారు మనువాడ్తావా?"

"నాను మనువాడ్తానో, ఉరేసుకుంటానో ఎదవా! నా బతుకమీద నీ జులుం ఏటంట సంపాయించి కూడెడ్తున్నట్టు." తుపుక్కున ఉమ్మేసి లోపలికెళ్ళిపోయింది పాపాయమ్మ.

అంతవరకు చుట్టూచేరి ఆనందిస్తున్న జనం ఆ సీను మరో పది నిముషాలు పొడిగించబడనందుకు బాధపడి తమ తమ గుడిసెల్లో దూరేశారు. బయట విన్పించిన గోలకు బయటవరండాలో కొచ్చి నిల్చున్నసుందరమూర్తి నిట్టూర్చి లోపలికొచ్చాడు.

"రెండు రోజులయిపోయింది ఇంకా ఎందుకో అలక! ఆఫీసు నుంచి వచ్చే సరికి కాసిని మల్లెపూలన్నా తల్లో పెట్టుకోవడం లేదీ రెండు రోజులనుంచి- అన్నం వడ్డించినా పరాయి వ్యక్తికి వడ్డించినట్టే— పాపాయమ్మ చూడు అరచింది- మరో గంటకి వాణ్ణి పిలిచి గంజి పోసింది. ఇద్దరూ కలసి నిన్న సినిమాకి కూడా వెళ్ళిపోయారు" నిట్టూర్చాడు సుందరమూర్తి- పోనీ తనే పలకరిస్తే- ఎక్కడో ఇంకా మిగిలిపోయిన అహంకారం.

'ఏదో బంగారంలాంటి చీర చినిగిపోయిందనే కోపంలోఓ మాటన్నాడనుకో అంత మాత్రానికే అంత పట్టుదలా?'

"పావం తనూ బాధలో వుండింది. తను కాస్త ఓదార్చుండాల్సినమాట-పైగా కోప్పడ్డాడు ఆవేశంలో"

"పోనీ అలాంటిది ఇంకో చీరకొనిస్తే ....అమ్మో అంత డబ్బెక్కడిదీ? పైగా ఈ నెల చెల్లెలు పురిటికొస్తుంది కూడానూ."

సుందరమూర్తి ఆలోచిస్తుండగానే భోజనానికి హాస్టల్ బెల్లాంటి పిలుపు— మరలా అతనిలో అహంకారం.

* * *

**నక్షత్రాలుంటాయా ?**

ఉగాది రోజు ఉదయం పంచాంగకర్త మొదటి వరసలో కూర్చున్న పదేళ్ళ పిల్లాడిని చూసి, "నీ నక్షత్రం ఏమిటి బాబూ ?"

దానికి ఆ పిల్లవాడు : ఉదయం పూట పుట్టాను. నక్షత్రాలు ఎక్కడుంటాయండీ ?

—డి. వి. ఎస్. శ్రీకాంత్, మద్రాసు

THE ASWANI SAVINGS CORPORATION
అశ్వని సేవింగ్స్ కార్పొరేషన్
డైమండ్ బజారు - రాబర్ట్సన్‌పేట - H.O. మచిలీపట్నం-1
PROP: N. KOTESWARA RAO
PAWN BROKER (BANKER) No. 39/65
JEWELLERS. A.P.G.S.T. Regd. No. 1495/74
ASWANI SAVINGS CORPORATION
Copy Right Regd No. A-29105/80

చేరండి! త్వరపడండి! విలువగల వస్తువులు పొందండి!

బ్రాంచీలు:
- ఘంటసాల దివి తాలూకా (మెయిన్ బజారు)
- పామర్రు పామర్రు తాలూకా స్టేట్ బ్యాంక్ ఆఫ్ యిండియా స్ట్రీట్
- గుడ్లవల్లేరు గుడివాడ తాలూకా

ఏజంట్లు కావలసిన ప్రాంతములు:
- మచిలీపట్నం. పామర్రు. ఘంటసాల. గుడ్లవల్లేరు
- హనుమాన్ జంక్షన్. పెడన. విజయవాడ. గుడివాడ. కంకిపాడు
- వుయ్యూరు. చల్లపల్లి. అవనిగడ్డ. నాగాయలంక. బంటుమిల్లి

పైన ఉదహరించిన సెంటర్స్‌లో ఏజెంట్లుగా పనిచేయుటకు అనుభవముగల స్త్రీపురుషులు ఆకర్షణీయమైన షరతుల మీద కావలెను వివరములకు — హెడ్ ఆఫీసులో సంప్రదించండి.
sound

"ఏడకమ్మగోరో పెయాణమయ్యారు?"

"పార్వతి పిలిచారే ఒడియాలు పెట్టివ్వాలట. రెండు రోజుల నుంచి వాళ్ళ నౌకర్ని పంపుతున్నారు. ఆమెకి పిండి ఉడకబెట్టడం తెలియదంట పాపం,"

ఎప్పుడొస్తారమ్మా ఆలీసం అయ్యేపనయితే,నాకు కాసిని మజ్జిగ నీళ్ళియ్యండమ్మా. ఈ రోజు కడుపులో మంటగా వుంది."

"పోస్తానుండు."

"ఆరోజుసిరిగిపోయిన పీర కట్టుకెళ్లండమ్మా పెద్దోళ్ళింటికి బాగుంటాది."

మానిపోతున్న గాయం మీద మరలా దెబ్బ తగిలింది.

"లేదే అదింకా కుట్టించలేదు."

* * *

"అదేంటి! నిలువుగా చింపేశారు అంత ఖరీదైన చీరను." ఒడియాలకు పిండివుడకబెట్టడం పూర్తిచేసిచీరకొంగుకు చెయ్యి తుడుచుకుంటూ వచ్చి అడిగింది శ్యామల పార్వతిని. "చింపెయ్యలేదు శ్యామలా! ఐరన్ చేస్తుంటే నిప్పురవ్వ పడిందనితెచ్చిచూపిస్తాడు లాండ్రి వెధవ. ప్లెయిన్ చీర కదూ నడిచేప్పుడు కుచ్చిళ్ళు అటు ఇటు వెళ్తే అసహ్యంగా కన్పిస్తుందని రెండుగా చింపేశాను. ప్రింటెడ్ చీర తెప్పించి అలాగే రెండుగా చించి రెండిటికి అతుకేసి రెండు చీరలు చేసి మా చెల్లెలి కొహటి పంపిస్తాను. అది ప్యాషన్ ఇప్పుడు."

"చాలా ఖరీదైనా చీరలా వుంది. బావుంది."

"ఆఁ నాలుగు వందలా ఎనభై" చేతిలో చీరను అటు,ఇటు తిప్పి ఏ రంగు ప్రింట్ చేస్తే బావుంటుందా? అని చూస్తోంది. పాతికేళ్ళ పార్వతి. నెలకు బిజినెస్ మీద పది వేలన్నా సంపాయించే మాధవరావు భార్య.

"మరలా ముందేసుకు కూర్చున్నావా అది. ఇక నాగతి అధోగతే. ప్రొద్దుటి నుంచి ఒక ముద్దన్నా ఇవ్వలేదు. కొత్త చీర కొనుక్కోవచ్చులెద్దూ, అదెవరికైనా పడెయ్." ఉషారుగా రూమ్‌లో కడుగు బెట్టిన మాధవరావు నోరు మూతబడిపోయింది-ఇవతల గోడకు అతుక్కుపోయింది శ్యామల.

"సారీ!" అతను మరోగదిలో కెళ్ళిపోయాడు.

"రేపు ఎండాకా కాపిని ఒడియాలు పంపిస్తాను."

"అబ్బెబ్బె! వద్దొద్దు మా ఇంట్లో డబ్బాలనిండా అవే. వస్తాను!" అనేసి పరుగులాటి నడకతో బయటపడింది శ్యామల. నిజానికి ఒడియాలు నిండుకుని ఆరునెలలయ్యాయి. ఆమె చెవుల్లో మాధవరావు మాటలే గింగురుమంటున్నాయి.

"కొత్త చీర కొనుక్కోవచ్చు లెద్దూ-అదెవరికైనా పడెయ్,"

తన భర్తా నెలకు పదివేలు సంపాయించే మాధవరావయ్యుంటే "క్రొత్త చీర కొనుక్కోవచ్చులెద్దూ అదెవరికైనా పడెయ్. ఈ రాత్రిని వృధా చేయకు" అనేవాడే.

కానీ ధరలు మండిపోతున్న ఈ రోజుల్లో నెలకి కేవలం తినడానికి కూడా పూర్తిగాసరిపోని అంతె తెచ్చుకునే మనిషి సుందరమూర్తి.

అందుకే పాపం గుండెల్లోనుంచి పొంగిన బాధను తన మీదకు విసిరేసి ఒకటి కాదు నాలుగురోజులశాంతిని ఖర్చుచేసుకున్నాడు. ఎవరికి మాత్రం వుంటుంది ప్రేమించే భార్య మనసు నొప్పించాలని.

అదే పరుగుతో ఇంట్లో కొచ్చిపడి నేరుగా బాత్‌రూమ్‌లోకిదూరింది శ్యామల.

* * *

తలలో మల్లెపూలతో, పెదాల మీద సుందరమైన చిరునవ్వుతో వాకిట్లో ఎదురొచ్చిన భార్యను చూసి సుందరమూర్తికి మతిపోయింది.

మరో నిముషంలో అతని చేతులు ఆర్తిగా ఆమెను చుట్టుకుపోయాయి.

